# శ్రీ ఆదిశంకరాచార్యులవారి

# వివేకచూడామణి -4



: వ్యాఖ్యాత :


**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

## శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 98862 65225**


పూజ్య గురుదేవులు
జ్ఞానప్రపూర్ణ
శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)
వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట
Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716
Email : care@srichalapathirao.com
Visit www.srichalapathirao.com to listen Pravachanas

# మావద్ద లభించు గ్రంధములు

1. కర్మసిద్ధాంతం.................................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి ‘భజగోవిందం’..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి ‘తత్త్వబోధ’ ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి ‘ఆత్మబోధ’ ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి ‘శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం’... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి ‘ఉపదేశసారం’ .........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి ‘ఆత్మవిద్యావిలాసం’.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ............................. 200/-
9. శంకరాచార్యులవారి ‘వివేకచూడామణి’ (8 గ్రంధముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు .............................. 100/-
11. కేనోపనిషత్తు ........................................100/-
12. కైవల్యోపనిషత్తు .................................... 150/-
13. కఠోపనిషత్తు ...................................... 350/-
14. ముండకోపనిషత్తు ................................. 200/-
15. మాండూక్యోపనిషత్తు ............................. 200/-
16. ముక్తికోపనిషత్తు ................................... 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ............................ 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ............................ 300/-
19. గీతమాలిక ............................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంధముల సెట్) ............... 2000/-

**మొత్తం 44 గ్రంధములు (postal charges) తో కలిపి – 6,950/-**

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

# వివేకచూడామణి - 4

## X. తీసుకోవలసిన జాగ్రత్తలు - మెలకువలు

**శ్లో|| దృశ్యం ప్రతీతం ప్రవిలాపయన్సన్**
**సన్మాత్రమానంద ఘనం విభావయన్**
**సమాహితః సంబహీరంతరం వా**
**కాలం నయేధాః సతి కర్మబంధే || 320**

**ప్రతి:-**

బహిరంతరంవా=బయట, లోపల ఉన్న; ప్రతీతం దృశ్యం=కనిపించే దృశ్యం (జగత్తు); ప్రవిలాపయన్ సన్=అంతమైపోతుండగా; సమాహితః సన్=నిశ్చల మనస్సుగలవాడై; సన్మాత్రమా నదఘనం= సద్రూప ఆనందఘనమైన బ్రహ్మాన్ని; విభావయన్=నిరంతరం భావిస్తున్నవాడై; కర్మబంధేసతి=ప్రారబ్ధకర్మలను సాక్షిగాచూస్తూ; కాలం నయేధా=కాలంగడపాలి;

**వ్యాఖ్య:-** నిరంతర బ్రహ్మాభావనలో ఉంటూ - సర్వత్రా - అన్నివేళలా బ్రహ్మమునే దర్శిస్తూ ఉంటే ఆలోచనలు - కర్మలు - వాటి ఫలితంగా వచ్చే వాసనలు అంతమౌతాయని ఇంతకుముందే చెప్పుకున్నాం. కొత్తగా వచ్చే వాసనలు పూర్తిగా అంతమైపోయినా - బ్రహ్మానుభూతి కలిగేంతవరకు బ్రహ్మాభావనలో ఉంటున్నప్పటికీ ఇంకా ప్రబలమైన ప్రారబ్ధ వాసనలు ఉంటూనే ఉంటాయి. వాటికి తోడుగా ఈ జన్మలో అనుభవించటం కోసం తెచ్చుకున్న ప్రారబ్ధ కర్మఫలాలు కూడా అలాగే ఉంటాయి. వాటిని ఎట్టి పరిస్థితులలోనైనా సరే అనుభవించాల్సిందే. మరొక మార్గం లేదు. ప్రారబ్ధ కర్మఫలాలను అనుభవించకుండా

తప్పించుకొనే వీలులేదు. ఎంత పురుషార్థం చేసినా సరే ప్రారబ్ధం అవశ్యం అనుభవించవలసిందే. మరి దీనిని ఎలా అనుభవించాలి? ఎలా అనుభవిస్తే మనకు భారం తగ్గుతుంది. అనుభవించేటప్పుడు ఎలాంటి భావన ఉండాలి?

(1) సద్గురువు ద్వారా నిరంతర శాస్త్ర శ్రవణం చేస్తూ

(2) తెలుసుకున్న విషయాలను మళ్ళీ మళ్ళీ మననం చేస్తూ

(3) అందలి సందేహాలను తీర్చుకుంటూ

(4) గురువు ఉపదేశించిన మార్గంలో సాధనలను చేస్తూ

(5) ఈ ప్రపంచం అనిత్యమైనదని, మిధ్యయని దృఢంగా గ్రహించాలి.

బయట కనిపించే దృశ్య ప్రపంచమేగాక - ఈ దేహం, మనోబుద్ధులు, వాటి వృత్తులు - ఇవన్నీ కూడా భ్రమాత్మకమైనవని, స్వప్నతుల్యమైనవని, వాటికి అసలు అస్థిత్వం లేదని, కేవలం ఉన్నట్టు కనిపిస్తున్నాయని గ్రహించాలి. ఇలా చాలా సంవత్సరాల పాటు సాధన చేస్తుంటే గాని బాహ్యాభ్యంతరాలలో ఉన్న ప్రపంచం అదృశ్యం కాదు. బాహ్యంలో కనిపించే దృశ్య ప్రపంచము, అంతరంగంలో గుర్తింపబడే అనుభవాలు, భావనా ప్రపంచం అదృశ్యమైతే తప్ప మనస్సు నిశ్చలం కాదు. ఈ బాహ్యప్రపంచాన్ని చూస్తున్నంతకాలం మనస్సు దాని వ్యామోహంలో చిక్కుకోక తప్పదు. అలాగే అంతరంగంలో నుండి ఆలోచనలు, కోరికలు కదులుతున్నంతకాలం మనస్సు వాటివైపుకు పరుగులు తీస్తూ అలజడి, ఆందోళనా చెందక మానదు. ఈ వ్యామోహాలు, భ్రమలు, అలజడులు, ఆందోళనలు ఉన్నంతకాలం మనస్సు అటూ ఇటూ

చలిస్తూనే ఉంటుంది. కనుక ప్రపంచం, ఇందులోని భోగాలు అనిత్యాలని భావిస్తూ నిరంతరం బ్రహ్మభావన చేస్తూ అంతటా బ్రహ్మాన్ని చూస్తూ ఉండటంతో బాహ్యప్రపంచము, అంతరంగ ప్రపంచము రెండూ అదృశ్యమైపోతాయి. అప్పుడు మనస్సు నిశ్చలమౌతుంది. ఇలా మనస్సును నిశ్చలం చేసుకుంటూ సాధకుడు ప్రశాంతజీవనం గడపాలి. దేని కొరకు అర్రులు చాచకూడదు. అయితే బ్రహ్మభావన కూడా ఒక భావనయే గనుక - అందువల్ల అది స్థిరంగా నిలవకపోవచ్చు. అప్పుడప్పుడూ తాను ఆ బ్రహ్మభావనకు దూరమై ఈ ప్రపంచాన్ని - అంతరంగాన్ని నిజమని భావిస్తూ ఉండవచ్చు. ఇలా భావించేవాడు ఎంతటి సాధన చేసినా సాధకుడే గాని సిద్ధుడు కాదు.

అట్టివాడు తప్పనిసరిగా అనుభవించవలసిన ప్రారబ్ధ కర్మలను అనుభవించవలసినదే. అయితే ఎలా అనుభవించాలి? ఒక చేత నిరంతరం భగవంతుని పట్టుకోవాలి. మరొక చేత నిర్లిప్తంగా ప్రారబ్ధాన్ని అనుభవించాలి. రెండు చేతులతో కష్టాలను కౌగిలించుకోవద్దు.

భగవంతుని పట్టుకోవటం అంటే - నిరంతరం తన స్వరూపంలో ఉండటానికి తీవ్రప్రయత్నం చేయటమే. భగవంతుడు సత్ స్వరూపుడు. సత్ అంటే -

<u>సత్:-</u> శరీరం మార్పులతో కూడినది. మనస్సూ మార్పులతో కూడినది; బుద్ధి కూడా మార్పులతో కూడినది; అన్నీ అసత్. ఈ మార్పులతో కూడిన జడమైన వీటికి వెనుక మారకుండా ఉండే చైతన్యం సత్. అది తానని తెలుసుకోవాలి. శరీరం చేసే పనులను,

మనస్సులోని అనుభవాలను 'నేను తెలుసుకుంటున్నాను' అంటాం. అంటే ఆ నేను బుద్ధి అని మన భావం. అది నిజం కాదు. ఎందుకంటే బుద్ధి గ్రహించగలగటాన్ని, ఒక్కొక్కప్పుడు గ్రహించలేకపోవటాన్ని కూడా నేను తెలుసుకుంటున్నానే - అదే నేను - ఆ నేను ఎవరు? ఆ నేనే బుద్ధికి కూడా చైతన్యాన్నిచ్చి, శ.మ.బు లన్నింటికి వేరుగా నున్న సూక్ష్మతరమైన చైతన్యాన్ని - ఆత్మను. కనుక నేను ఆత్మను - మారకుండా ఉండే తత్వాన్ని గనుకను; ఎప్పుడూ ఉండే వాణ్ణి గనుకను 'సత్' అన్నారు.

5 సం||ల వయస్సులో ఆటలాడుకొనేటప్పుడు నా బుద్ధిలోని ఆలోచనలను నేను తెలుసుకున్నాను. 15సం||ల వయస్సులో విద్య నేర్చుకొనేటప్పుడు, - 25-30 సం||ల వయస్సులో జీవితంలో స్థిరపడాలనుకున్నప్పుడు, - అన్ని వయస్సులలోను, అన్ని సందర్భాలలోను, అన్ని మార్పులలోను బుద్ధిలో కదిలే ఆలోచనలను తెలుసుకున్న 'నేను' మాత్రం మారలేదు. బుద్ధి మారుతున్నది కాని నేను మారలేదు. అప్పటికీ ఇప్పటికీ అదే పని చేస్తున్నాను. అలాగే ఉన్నాను. జాగ్రదావస్థలో అనుభవాలు పొందుతున్న విశ్వుని, స్వప్నావస్థలో అనుభవాలు పొందుతున్న తైజసుని, సుషుప్తిలో ఎట్టి అనుభవాలు పొందని ప్రాజ్ఞుని కూడా నేను ఒకేవిధంగా ఉండి తెలుసుకుంటున్నాను. అందుకే నేను - సత్ - సత్య స్వరూపుణ్ణి. అంతేకాదు. అద్వయ ఆనంద స్వరూపుణ్ణి కూడా. నేను నిరంతర ఆనంద స్వరూపుణ్ణే అయినా మనస్సు కప్పినప్పుడు నేను వ్యక్తం కాను. మనస్సు అడ్డు తొలగితే వ్యక్తమౌతాను.

ఏదో కోరుకున్న మనస్సు దాన్ని పొందగానే ఒక్కక్షణం నిశ్చలమైపోతుంది. ఏ ఆలోచనా రాదు. (అంటే మనస్సు లేదు) అప్పుడు "నేను" వ్యక్తమవుతాను. ఎంతో ఆనందం. అయితే ఆ మరుక్షణంలోనే మరొక కోరిక కలుగుతుంది. మరొక ఆలోచన వస్తుంది. దానితో మనస్సు చలిస్తుంది. అంటే మనస్సు ఉన్నది, నన్ను కప్పివేస్తుంది. అంటే ఆనందం వ్యక్తం కాదు. కనుక దుఃఖం, బాధ -----

ఇలా బ్రహ్మమును, ఆత్మను ఐన నన్ను నేను గుర్తించటానికి సూచించిన పదాల ద్వారా విచారణ చేయాలి. నిధిధ్యాసన చేయాలి. అలా చేస్తూ - నిరంతరం మన స్వరూపాన్ని భావనచేస్తూ - స్వరూపంలో నిలుస్తూ, ఈ దేహం లేదా మనస్సు అనుభవించే ప్రారబ్ధ కర్మఫలాలను సాక్షిగా చూస్తుండాలి. శాంతంగా అనుభవించాలి. నవ్వుతూ భరించాలి. నీ ఆత్మీయులకు కలిగిన కష్టాలకు స్పందించినట్లుగా - వాటిని నీవు చూస్తున్నట్లుగా అనుభవించాలి. ఒకప్రక్క ఇలా నవ్వుతూ అనుభవిస్తూనే భగవంతుని స్మరణ - ఆత్మస్మరణ చేయాలి. ఇవన్నీ భగవంతుడు ఇచ్చే ప్రసాదంగా భావించాలి. ఒకచేత పరమాత్మ - మరొకచేత ప్రారబ్ధానుభవం - ఇదే నీకున్న ఏకైక మార్గం.

- సదా బ్రహ్మమునే ధ్యానిస్తూ మనస్సును నిశ్చలంగావించుకొని ప్రారబ్ధాన్ని సాక్షిగా చూస్తూ అనుభవించాలి - ఒక్కక్షణం కూడా మరువరాదు. ఎందుకు?

**శ్లో|| ప్రమాదో బ్రహ్మనిష్ఠాయాం న కర్తవ్యః కదాచన**
**ప్రమాదో మృత్యురిత్యాహ భగవాన్ బ్రహ్మణః సుతః 321**

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం.............................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' .........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ........................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ............................... 100/-
11. కేనోపనిషత్తు .......................................100/-
12. కైవల్యోపనిషత్తు ................................... 150/-
13. కఠోపనిషత్తు ...................................... 350/-
14. ముండకోపనిషత్తు .................................. 200/-
15. మాండూక్యోపనిషత్తు .............................. 200/-
16. ముక్తికోపనిషత్తు ................................... 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ............................. 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ............................. 300/-
19. గీతమాలిక ...........................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) ............... 2000/-

**మొత్తం 44 గ్రంథములు (postal charges) తో కలిపి – 6,950/-**

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR** **us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**